# ఆదిలాబాద్ సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

18వ వసంతంలోకి...

శనివారం 19 ఏప్రిల్ 2025 పేజీలు 03

★ మంచిర్యాల ★ నిర్మల్ ★ కొమురం భీం ఆసిఫాబాద్




రెవిన్యూ శాఖ మంత్రికి

## స్వాగతం పలికిన కలెక్టర్ ఎస్పీ

అదిలాబాద్ ఏప్రిల్ 18 మేజర్ సూర్య న్యూస్



అదిలాబాదు వచ్చిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,ఇన్చార్జి మంత్రి సీతక్కకు శుక్రవారం బోరజ్ మండలంలోని పూసాయి గ్రామానికి



బయలుదేరిన రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గపుష్పగుచ్చాలి ఇచ్చి స్వాగతం పలికిన కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ అఖిల్ మహాజన్.

ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్‌లో

## ఉత్తమ స్థానంలో నిలిచిన పెంబి బ్లాక్



పెంబి,ఏప్రిల్18,సూర్య మేజర్ న్యూస్ : ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన నిర్మల్ జిల్లా పెంబి బ్లాక్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్, 3వ జోన్‌లో 2వ స్థానంలో నిలిచినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ (ఎబిపి) కింద పెంబి బ్లాక్ అక్టోబర్ నెల నుండి డిసెంబర్-2024 త్రైమాసికానికి మొత్తం 500 బ్లాక్‌లలో ర్యాంకింగ్స్‌లో జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్, 3వ జోన్‌లో 2వ ర్యాంక్‌ను సాధించిందన్నారు. దీంతో పెంబి బ్లాక్ అభివృద్ధి కోసం 1కోటి రూపాయల అవార్డును కూడా సాధించిందన్నారు. ఇది ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. విద్య, వైద్యం,ఆరోగ్యం, పోషకాహారం, వ్యవసాయం, సామాజిక అభివృద్ధి, ప్రాథమిక మౌలిక సదుపాయాలు వంటి కీలక రంగాలతో సహా, 40 రంగాల పనితీరు సూచికల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లు సాధ్యమైనట్లు తెలిపారు. జూలై 2024లో నిర్వహించిన సంపూర్ణతా అభియాన్, పనితీరును మెరుగుపరచడంలో కూడా ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందన్నారు. అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా అధికారులు, పెంబి మండలం అధికారులు, ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రతినిధి నవీన్ ల కృషి, ప్రజల సహకారంతో ఈ అద్భుతమైన విజయం దక్కిందని కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

కడెం,ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్ :

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం కడెం మండలంలోని కొండుకూరు గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగులు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతుల గురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తెలిపారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల లోపు గల రైతుల రుణాన్ని మాఫీ చేశామని అన్నారు.రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి మాల గురజాల గ్రామంలో

## ఉచిత వైద్య శిబిరం



బెల్లంపల్లి, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాళ్ల గురిజాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాల గురిజాల గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు ఆదేశానుసారం వైద్య శిబిరమును ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వైద్య శిబిరంలో 52 మందికి పరీక్షలు చేసి పది మందికి కిడ్నీ సంబంధిత సమస్యలతో ఉన్నట్లు గుర్తించి పరీక్షలు చేయడం జరిగినది, అదేవిధంగా ఆంధ్రజ్యోతి వార్తా పత్రికలో వచ్చిన మాదిరిగా ఈ గ్రామంవారు ఎలాంటి బయోందనులకు గురి కావలసిన అవసరం లేదని, వైద్య ఆరోగ్యశాఖ తరపున మూడు రోజులపాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు అదేవిధంగా నాలుగు వైద్య బృందాలతో గ్రామంలోని 250 ఇండ్లు 912 జనాభాకు పరీక్షలు చేయడం జరిగిందని, రక్త, మూత్ర పరీక్షలను శాంపుల్స్ కలెక్ట్ చేసి టీ హబ్ ద్వారా పరీక్షలు చేయించడం అదేవిధంగా గ్రామంలో రెండు బోర్వెల్ ద్వారా మంచినీరును తీసుకుని, వాటికి కూడా వరంగల్ లాబరేటరీకి పంపించి పరీక్షలు చేయించడం జరుగుతుందని డాక్టర్ సుధాకర్ నాయక్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బెల్లంపల్లి ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏంజలి, వెంకటేశ్వర్లు, కమ్యూనిటీ ఆఫీసర్ మురళి, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

## మంగళగిరి వర్షిణి వివాదం

### - లేడీ అఘోరీని అదుపులోకి తీసుకుని చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల డిమాండ్

వాంకిడి , ఏప్రిల్ 18,సూర్య మేజర్ న్యూస్

మంగళగిరికి చెందిన బీటెక్ విద్యార్థిని వర్షిణిని మాయమాటలతో మోసగించి, మైకంలోకి దించి పెళ్లి చేసుకున్న లేడీ అఘోరీపై కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల



నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆధ్యాత్మికత పేరుతో దేవుడి పేరును తీసుకొని,యువతుల జీవితాలను నాశనం చేస్తున్న అఘోరీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాంటి వారికి సమాజంలో స్థానం లేకూడదని వారు పేర్కొన్నారు.అంతేకాకుండా, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు ఖండించారు. ఇలాంటి సంఘటనలు సభ్య సమాజానికి చెడ్డ సందేశాన్ని పంపిస్తున్నాయని, ఇకనైనా ప్రభుత్వాలు స్పందించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, ఎస్‌ఎస్‌డి బాధ్యులు దుర్గం సందీప్, బౌద్ధ మహాసభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్, కార్యదర్శి ప్రతాప్, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు విలాస్, నాయకులు శివాజీ, చంద్రమణి, జైపాల్, మహేష్, దుర్గం చింటూ, డిలాజి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్ పోలీస్ స్టేషన్లో ఏసీబీ దాడులు

నస్పూర్, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:

మంచిర్యాల జిల్లా నస్పూర్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఏసిబి అధికారులు దాడులు జరిపినారు.గతంలో జరిగిన గుప్త నిధుల కేసుకు సంబంధించి, కోర్టు ఆదేశాలను ధిక్కరించి బాధితులకు 2 లక్షల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, అందులో 1,50 వేల రూపాయల నగదును నస్పూర్ ఎస్సై సుగుణాకర్ ఇవ్వలేదని, దానికి సంబంధించి ఆరోపణల నేపథ్యంలో, ఏసీబీ అధికారులను, ఆశ్రయించిన బాధితుడు ప్రభంజన్. అనంతరం ఎస్సై సుగుణాకర్ ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లో విచారణ చేపట్టిన ఏసీబీ అధికారులు.

## గంజాయి సేవిస్తున్న ముగ్గురు అరెస్ట్

జైపూర్,ఏప్రిల్ 18,సూర్య మేజర్ న్యూస్

నిషేధిత గంజాయని సేవిస్తూ ముగ్గురిని జైపూర్ పోలీసులు అరెస్టు చేశారు.శుక్రవారం ఏసిపి కార్యాలయంలో ఏసిపి వెంకటేశ్వర్లు కేసు వివరాలు వెల్లడించారు.వేలాలకు చెందిన సాయి కార్తీక్, ప్యాగ శేఖర్,కిష్టాపూర్‌కు చెందిన సుందిళ్ల సంపత్ అనే ముగ్గురు వ్యక్తులు వారి మోటర్ సైకిళ్లపై ఆసిఫాబాద్ ఏరియాలో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర





గంజాయి కొనుక్కుని, కొంతమేర గంజాయిని తాగి, మిగతాది చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి, చుట్టుప్రక్కల ప్రాంతల వారికి, వేలాల ఇసుక క్వారీ వద్ద విక్రయిస్తున్నట్లు వివరాలు వెల్లడించారు. వారిని అదుపులోకి తీసుకొని, వారి నుండి 290 గ్రాముల గంజాయిని ,రెండు మోటార్ సైకిళ్ళు రెండు సెల్ ఫోన్లు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సై శ్రీధర్ రెండవ ఎస్ఐ రామలక్ష్మితో కలిసి కేసు విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ వేణు చందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

కడెం,ఏప్రిల్ 18,సూర్య మేజర్ న్యూస్ :

కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనియమని అన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం పాటు పడాలని అన్నారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య దినపత్రిక www.suryaa.com
శనివారం 19 ఏప్రిల్ 2025

### రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిన ఘనత

# కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**జన్నారం, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్ :** రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, ఇలాంటి ప్రభుత్వానికి మునుముందు రోజుల్లో రైతులు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం జన్నారం మండలం ఇంధన్ పల్లిలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి, పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేస్తుందని, అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇతర పార్టీల నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అలాంటివారిని తాను పట్టించుకోబోమన్నారు. అదేవిధంగా మండలంలోని దేవుని గూడా, కిష్టాపూర్ , కామన్ పల్లి, కవ్వాల్ తదితర ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఐకెపి ఏపిఎం బుచ్చన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, జిల్లా మండల నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, గుర్రం మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, కంటెం శంకర్, అల్లం రవి, ముత్యం సతీష్, శేషారావు, సోహెల్ షా ఖాన్, నందు నాయక్, అల్లం వెంకట రాజం, సెంటర్ నిర్వాహకులు, సీసీలు, బుక్కు కీపర్స్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీస్‌ను

## సందర్శించిన మంత్రులు

**ఆదిలాబాద్ ,ఏప్రిల్ 18,సూర్య మేజర్ న్యూస్ :**

భూభారతి అవగాహన సదస్సులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా పర్యటను విచ్చేసిన రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస



రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు. వారికి కంది శ్రీనివాస రెడ్డి పార్టీ శ్రేణులతో కలసి ఘన స్వాగతం పలికారు. పూల బొకేలందించి శాలువాతో సత్కరించారు. తేనీటి విందు అనంతరం తిరిగి మంత్రి పొంగులేటికి హెలీప్యాడ్ వద్ద వీడ్కోలు పలికారు.

## కనీస పెన్షన్ 5000 కు పెంచాలి

### - బి ఎం ఎస్ జాతీయ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**

కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ట్రస్టీ (బిఓటి)184వ సమావేశం 17 ఏప్రిల్ 2025న డిల్లీలో జరిగింది. బోర్డ్ ఆఫ్ ట్రస్టీ చైర్మన్ విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్త కాపు లక్ష్మారెడ్డి, బీఎంఎస్ జాతీయ నాయకులు, సీఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు మాట్లాడుతూ కనీస పెన్షన్ ను రూ.5000వేలకు పెంచాలని, ఎఫ్ పి ఎస్ 1971 పింఛను దారులకు ప్రస్తుతమున్న రూ.1000 కనీస పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశీలిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈటిఎఫ్ (ఎక్సేంజ్ ట్రేడెడ్ ఫండ్)లో పెట్టుబడుల శాతాన్ని 7నుండి 10వరకు పెంచేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సీ ఎం పి ఎఫ్ హెడ్డాఫీస్ లో కూడా పెట్టుబడులను అజమాయిషీ చేసే యంత్రాంగం కూడా ఉండాలని సూచించారు. నూటికి నూరు శాతం ఆన్ లైన్ పద్ధతి అమలు అయ్యేటట్లు చూడాలని కోరగా, వచ్చే మే నెలాఖరు వరకు పూర్తయ్యేటట్లు చూస్తామని బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి చెప్పారు. కోలిండియ నిర్ణయించినట్లు సింగరేణి యాజమాన్యం కూడా పెన్షన్ ఫండ్ లో ప్రతి టన్ను బొగ్గు పైన రూ.20 జమచేయాలని బోర్డు సభ్యులందరూ సూచించగా, సింగరేణి సి.ఎం.డి బలరాం నాయక్ అంగీకరించినారని తెలిపినారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా, అదనపు కార్యదర్శి రూపిధర్ బ్రార్, ఆర్థిక సలహాదారు నిరుపమ కొట్రు, డిడిజి సంతోష్ బిఎంఎస్ ప్రతినిధి, ట్రస్టీ బోర్డ్ సభ్యులు ఆశిష్ మూర్తి కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారని ఒక ప్రకటనలో తెలిపినారు.



### తాండూర్ పోలీసుల ఆధ్వర్యంలో

## డ్రగ్స్ నిర్మూలనకై కబడ్డీ టోర్నమెంట్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**

సమాజంలో డ్రగ్స్ శాశ్వతంగా నిర్మూలించేందుకు తాండూర్ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు యువత డ్రగ్స్ వైపు దృష్టి




సారించకుండా ఉండేందుకు, డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా పోలీసులు నడుం బిగించారు. తాండూర్ సీఐ కుమారస్వామి నేతృత్వంలో తాండూర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో బెల్లంపల్లి సబ్ డివిజనల్ స్థాయిలో పెద్ద ఎత్తున కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. శుక్రవారం తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాండూర్ సీఐ కుమారస్వామి వివరాలు వెల్లడించారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రతి మండలానికి రెండు టీములు ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చని అన్నారు. మొత్తం 20 టీములు పాల్గొనే ఈ టోర్నమెంట్‌ను ఈనెల 25న రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ప్రారంభించనున్నారన్నారని తెలిపారు. యువత చైతన్య వంతులైతేనే డ్రగ్స్ ను సమాజం నుంచి ప్రాలద్రోలవచ్చున్నారు. ఈ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొని కార్యక్రమాన్ని పోలీసుల అనుకున్న లక్ష్యం నెరవేరేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్, మాదారం, కన్నెపల్లి, ఎస్ఐలు కిరణ్ కుమార్, సౌజన్య, గంగారామ్‌లు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి అభిషేకం



**కాసిపేట, ఏప్రిల్ 18,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని పెద్దనపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో దుబ్బగూడెం గ్రామస్తులు పెద్దమ్మ తల్లికి అభిషేకం చేశారు. కార్యక్రమానికి మందమర్రి జియం దేవేందర్, ఎస్టేట్ ఆఫిసర్ నవనీత, గోనెల శ్రీనివాస్ శ్రీలత, ఉప్పాల కరుణాకర్ జ్యోతిలత, బురుగుపల్లి రమేష్, పులి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాసిపేట,ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని అసిస్టెంట్ ఇంజనీర్ స్వర్ణలత తెలిపారు. 33కేవి కొండాపూర్ ఫీడర్ లో మరమత్తులు ఉండటం వలన ఉదయం 9 : 30 గంటల నుండి మధ్యాహ్నం 11: 30 గంట వరకు విద్యుత్ సరఫరాలో విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

### ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో

## అగ్నిమాపక వారోత్సవాలు

**నిర్మల్ ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాలులో భాగంగా ఆసుపత్రిలో పని చేసే సిబ్బందికి అగ్నిప్రమాదలు జరిగితే తీసుకోవలసిన జాగ్రత్తల పైన అగ్ని మాపక





సిబ్బంది అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖ ఐసీ ఎస్ ఎఫ్ ఓ రాజలింగం మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సమయంలో వ్యక్తిగత వస్తువులు,ఇతర విలువైన వస్తువుల గురించి సమయాన్ని వృధా చేసుకోవద్దని వాటి కోసం తిరిగి భవనంలోకి వెళ్ళవద్దని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే అగ్నిమాపక కార్యాలయ ఫోన్ నెంబర్ కు 871269918 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ రాథోడ్, డా.సమతా, ఎడ్ నర్స్, నర్సింగ్ ఆపిసర్స్, ఆసుపత్రి సూపర్ వైజర్ విశాల్,క్రాంతికుమార్ పేషంట్ కేర్,సెక్యూరిటీ గాడ్స్,శానిటేషన్ వర్కర్స్,అగ్ని మాపక సిబ్బంది సుభాష్,శంకర్, రమేష్,సాయన్న,విజయ్,చిన్నయ్య, ఫైర్ బోస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పిచ్చికుక్క దాడిలో 8 మందికి గాయాలు

**మామడ,ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**



పిచ్చికుక్క దాడిలో ఎనిమిది మందికి గాయాలైన ఘటన మండలంలోని పొన్కల్లో గురువారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఓ పిచ్చి కుక్క వీధుల వెంట తిరుగుతూ నడుచుకుంటూ వెళ్తున్న వారిపై వెంటపడి దాడి చేసి తీవ్రంగా గాయపర్చింది. ఈ దాడిలో ఎక్కువ మంది చిన్నారులు ఉన్నారు. పిచ్చి కుక్క నోరు, చెవులపైనే దాడి చేసి గాయాలు చేయగా ఆసుపత్రికి తరలించారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**

పట్టణంలోని అంగడి బజార్ కు చెందిన ఎస్.కే.నౌసర్ అలీ అనే 42సంవత్సరాల వ్యక్తి ప్రమాదవశాత్తు నిద్రలో మంచంపై నుండి పడి మృతి చెందాడు. లక్షెట్టిపేట ఎస్సై-2 రామయ్య తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నిన్న రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి రాత్రి తిని పడుకున్నారు. ఉదయం లేచి చూసేసరికి మంచం పైనుండి కింద పడి నుదిటి రక్తపు గాయం ఉండగా ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య నుర్జాన్ భేగం పిర్యాదు మేరకు లక్షెట్టిపేట ఎస్సై-2 రామయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రైతుల సంక్షేమానికి పెద్దపీట: ఖానాపూర్ ఎమ్మెల్యే

**దస్తురాబాద్, ఏప్రిల్ 18 సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం రోజున బుట్టపూర్, రేవోజీపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల గురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని తెలిపారు. రైతులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తోందని అన్నారు.ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాల్లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**లక్ష్మణచాంద, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్**

లక్ష్మణచాంద మండలంలోని అన్ని గ్రామాలలోని చర్చిలలో క్రైస్తవ సోదరులు ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తులు అధిక సంఖ్యలో



జరుపు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని సి.ఎస్.ఐ వెస్లీ చర్చిలో ఫాదర్ రెవరెండ్ కె.రాజ్ కిరణ్ భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఏసుక్రీస్తు ప్రభువు లోక కళ్యాణం కొరకు భూమి మీదికి వచ్చి సిలువలో తన ప్రాణాన్ని అర్పించారన్నారు. గుడ్ ఫ్రైడే యొక్క ఉద్దేశాన్ని భక్తులకు వివరించారు సిలువపై పలికిన ఏడు మాటలను గూర్చి ధ్యానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం చర్చి ఆవరణంలో ది పాషన్ ఆఫ్ ది క్రైస్ట్ సినిమాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాస్టరేట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బేతనియ చర్చిలో బ్రదర్ ఏసుదాస్, నిస్సి చర్చిలో బ్రదర్ డేవిడ్‌లు వాక్య సందేశం అందించారు.

## సమాజంలో ఉన్న పాపాలను మోసిన ఏసుక్రీస్తు మరణమే గుడ్ ఫ్రైడే

**బెల్లంపల్లి, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచంలో ప్రజలు చేస్తున్న పాపాలను మోసిన ఏసుక్రీస్తు మరణమే గుడ్ ఫ్రైడే అని కల్వరి మినిస్ట్రీస్ చర్చ్ సిస్టర్ షారోన్ అన్నారు. గుడ్




ఫ్రైడే సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని కల్వరీ మినిస్ట్రీస్ చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో సిస్టర్ షారోన్ ప్రసంగించారు. ఏసుక్రీస్తు పాపుల రక్షకుడని ఆయనను నమ్మిన వారు నిత్యజీవితం పొందుతారని ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా సండే స్కూల్ పిల్లలు యేశుక్రీస్తూ సిలువ మరణంపై వేసిన స్కిడ్ అలరించింది. ఈ ప్రత్యేక ప్రార్థనలకు బెల్లంపల్లి, మందమర్రి, గోదావరిఖని, మంచిర్యాల, కాగజ్ నగర్, తదితర ప్రాంతాల నుంచి క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలోఅంతరాయం కెరమెరి మేజర్ సూర్య న్యూస్ కెరమెరి మండల కేంద్రంలో కెరమెరి సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతగాయం ఏర్పడుతుందని సబ్ ఇంజనీర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు శనివారం రోజున ఉదయం 09:00 గంటల నుండి 12:00 గంటల వరకు మూడు గంటల సేపు 33కెవి. కెరమెరి ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులందరు సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ మద్దతు ధర రూ. 3371 /- తో జొన్నల కొనుగోళ్లు కేంద్రం ప్రారంభం.

**గుడిహత్నూర్ ఏప్రిల్ 18 మేజర్ సూర్య న్యూస్:**

మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక సహకార సంఘం గుడిహత్నూర్ ద్వారా శనివారం ఉదయం 9:15 గం లకు మార్కెట్ యార్డ్ ఆదిలాబాద్ నందు జొన్నల కొనుగోళ్లు కేంద్రం ప్రారంభించడం జరుగుతుంది. ఈ ప్రారంభత్సవ కార్యక్రమానికి డి.అనసూయ సీతక్క (మంత్రి),ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, ఎమ్మెల్లే పాయల్ శంకర్ విచ్చేస్తున్నారు. అధికారులు మాట్లడుతూ రైతులు తమ జొన్న పంటను దళరులకి మద్దతు ధర కంటే తక్కువ ధరకి అమ్మి నష్టపోకుండా రైతులకి గ్రామాల వారీగా వ్యవసాయ అధికారులచే తెలుపబడిన షెడ్యూల్ ప్రకారమే తమకు సంబందించిన మార్కెట్ యార్డ్‌కు తమ జొన్న పంటను ఎండలో ఆరా బెట్టించి తేమ శాతము 14% లోపల ఉండే విధముగా చేసి, చెత్త, చెదారామ్ లేకుండా శుబ్రపర్చి తమకు సంబధించిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తీస్కోవచ్చి అమ్మి మద్దతు ధర రూ,, 3371/- క్వింటాలకి పొందవచ్చు. జిల్లా రైతులు ఇట్టి విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోగలరని వారు కోరారు.

# బెల్లంపల్లిలో అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలి

### - ఎమ్మెల్యే వినోద్ కు సిపిఐ నాయకుల వినతి.

**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో సింగరేణి క్వార్టర్లలో నివసిస్తున్న ప్రజలకు జీవో నెంబర్ 76,58,59 ప్రకారం అర్హులైన ప్రజలందరికీ ఇళ్ల స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ నాయకులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను కోరారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను కలిసి నాయకులు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో గత ప్రభుత్వం కొందరికే ఇళ్ళ స్థలాల పట్టాలిచ్చి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడిందన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంటనే స్పందించి బెల్లంపల్లిలో సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న ప్రజలందరికీ పట్టాలు ఇప్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి ప్రత్యేక జీవో తీసుకురావాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, పట్టణంలో బెల్లంపల్లి పట్టణానికి డంపింగ్ యార్డ్ అనేది సమస్యగా తయారైందని, ప్రజలు ఇబ్బంది పడకుండా ఆమోదయోగ్యమైన స్థలాన్ని గుర్తించి డంపు యార్డు ఏర్పాటు చేయాలని బెల్లంపల్లిలో ఆర్టీసీ బస్సు డిపో,మెడికల్ ఇంజనీరింగ్, కళాశాలు,ఏకలవ్య మోడల్ స్కూల్,గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ టౌన్ సెక్రెటరీ ఆడెపు రాజమౌళి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి, బొల్లంపూర్ణిమ, మండల సెక్రెటరీ బొంతల లక్ష్మీనారాయణ, నాయకులు, మేకల రాజేశం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, కొంకుల రాజేష్ పట్టణ సహాయ కార్యదర్శి, అంబాల ప్రభుదాసు పట్టణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మామడ, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**

మామడ మండలం పరిమండల్, తాంద్ర, కొరిటికల్, మామడ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో బాలయ్య తెలిపారు. నెలవారీ మరమ్మతుల కారణంగా చెట్ల కొమ్మలను తొలగిస్తామన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ కట్ ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఏకగ్రీవంగా మున్నూరు కాపు సంఘం ఎన్నికలు

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్**

కాగజ్నగర్ పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో తాలూకా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సంఘం గౌరవ అధ్యక్షులు, గజ్జి రామయ్య , పెద్దపల్లి కిషన్ రావు ,అధ్యక్షతన 60 మంది కుల సహోదరుల సమక్షంలో తాలూకా స్థాయి అధ్యక్షుడిగా సుంకరి తిరుపతిని శుక్రవారం ఎన్నుకోవడం జరిగింది.ఈ నియామకాలు మండలలా తీర్మానాల ప్రకారం, గౌరవ అధ్యక్షులు , గజ్జి రామయ్య , పుప్పాల సత్యనారాయణ ,కిషన్ రావు,తాటి రాంచందర్, ప్రధాన కార్యదర్శి ఎమ్మాజీ సంతోష్,ఉప్పు సంపత్ సమక్షంలో, మండలాల అధ్యక్షులు తీర్మానించిన ప్రకారం, సుంకరి తిరుపతి, ని తాలూకా అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని అన్ని మండలాల్లో నిర్వహించిన పర్యటనల సందర్భంగా వారు ఇచ్చిన తీర్మానాల ప్రకారం,తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఈరోజు మున్నూరు కాపు సంఘం భవనంలో తాలూకా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా సుంకరి తిరుపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా బెతెస్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**మందమర్రి, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్.**

గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకుని బెతెస్త వాలంటరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కె ఆనంద్ మాట్లాడుతూ కరుణామయుడు, ప్రేమామయుడు, దయామయుడు సర్వ సృష్టికర్త అయిన దేవుడు భూమిపై మనిషిగా పుట్టి మనుషులందరి పాప విముక్తి కోసం సిలువపై మరణించిన రోజే గుడ్ ఫ్రైడే అని తెలిపారు. యుగకర్త ఏసుక్రీస్తు సర్వ మానవాళి శ్రేయస్సు కోసం శిలువ మరణం పొందిన రోజును శుభ శుక్రవారంగా పాటిస్తారని, దీనిలో భాగంగానే పట్టణ ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు. సర్వ మానవాళి రక్షణ కోసం ప్రభువైన ఏసుక్రీస్తు తన ప్రాణాలను తునప్రాయంగా అర్పించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్టీఫెన్, డబ్ల్యు సురేందర్, సిహెచ్ మల్లేష్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని వెంకటరావుపేట, దౌడపల్లి, రంగపేట, చలంపేట్ హనుమంతుపల్లి, చందారం, కొమ్ముగూడెం, ఎల్లారం, కొత్తూరు,గ్రామాలలో శనివారం వెంకట్రావు పేట సబ్ స్టేషన్ లో మరమ్మతుల దృశ్య ఉదయం 9:30 గంటల నుండి 11:30గంటల వరకు విద్యుత్ అంతరాయం కలదని వినియోగదారులు సహకరించ గలరని ఏ ఈ గణేష్ ఓ ప్రకటనలో కోరారు.

## ఇందిరమ్మ నమూన గృహం, వృద్ధాశ్రమాన్ని ప్రారంభించిన మంత్రి -బాలసదనం భవన నిర్మాణానికి భూమిపూజ

### - సేవ సంతోషాన్నిస్తుంది

### - మంత్రి సీతక్క

**మావల,సూర్య మేజర్ న్యూస్ :**

మావల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ నమూన గృహాన్ని, పిట్టలవాడలో నిర్మించిన వృద్ధాశ్రమ భవనాలను జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క శు క్రవారం ప్రారంభించి నూతనంగా నిర్మించనున్న బాలసదనం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఉమ్మడి కుటుంబంలో ఉన్న సంతోషం ఎందులో ఉండదని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు వయోవృద్ధులకు సేవ చేయడం సంతోషాన్ని ఇస్తుందన్నారు. తన తండ్రి 80 సంవత్సరాల వయస్సు ఉన్నప్పటికీ





వ్యవసాయం చేసుకుంటూ అందులో పండించిన పప్పుదినుసులు, ఇతరవాటిని పంపిస్తుంటారని పేర్కొన్నారు. అయితే కొంత మంది పిల్లలు వారి తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ఒంటిగా వదిలేస్తున్నారని తెలిపారు. ఇటీవల మహబూబ్‌నగర్ ప్రాంతంలో తండ్రికి ఏడుగురు సంతానం ఉన్నప్పటికీ పోషించకుండా రైల్వే స్టేషన్‌లో వదిలిపెట్టిన ఘటన తనను బాధ కలిగించిందన్నారు. మనల్ని కన్న తల్లిదండ్రులను వదిలిపెడితే మనల్ని కూడా ఎవరు చూడరనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. వారి పేరిట ఉన్న ఆస్తులను పిల్లలు తమపేరిట చేసుకొని ఇంటి నుంచి బయటకు వెళ్లగొడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ఈ విషయంపై వారు అధికారులు, పోలీసులను ఆశ్రయించిన సమయంలో కేసు పెట్టాలని సూచిస్తే ఎలాంటి కేసులు పెట్టకుండా పిల్లల భవిష్యత్తు గురించే ఆలోచిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వయోవృద్ధులకు అండగా ఉండటానికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వయోవృద్ధ ఆశ్రమాలను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, ఎంపీ నగేష్, ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఖానాపూర్ వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలదేవి, జెడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి, ఆర్డీఓ వినోద్ కుమార్, ఎంపీడీఓ శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్రం సుగుణ, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.